MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక


ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శుక్రవారం 23 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-







- అలకలు , బహిరంగ విమర్శలు, బాహాబాహీ బలప్రదర్శనలు సర్వసాధారణం.
- ఇన్ని జరిగినా, జరుగుతున్నా.. తెలంగాణలో రేవంత్ సారథ్యంలో అధికారం చేపట్టి అలా ముందుకు సాగుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం.
- కొందరు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు జీవన్ రెడ్డి నియోజకవర్గం అంటేనే హడలిపోతున్నారు.



# హస్తంలో వార్!

## కాంగ్రెస్‌లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు..

**అంకుశం న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్ లో సీనియర్లు వర్సెస్ జూనియర్లు మధ్య వార్ పార్టీకి కొత్తకాదు. అలకలు , బహిరంగ విమర్శలు, బాహాబాహీ బలప్రదర్శనలు సర్వసాధారణం. ఇన్ని జరిగినా, జరుగుతున్నా.. తెలంగాణలో రేవంత్ సారథ్యంలో అధికారం చేపట్టి అలా ముందుకు సాగుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. తాజాగా కరీంనగర్ జిల్లా జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నరాజకీయ రచ్చ సీఎం రేవంత్ రెడ్డికి కొత్త తలనొప్పిగా మారింది. కొందరు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు జీవన్ రెడ్డి నియోజకవర్గం అంటేనే హడలిపోతున్నారు. అక్కడ సొంతపార్టీలో? వర్గపోరులో తామెందుకు ఇరుక్కోవడం అనుకుని జగిత్యాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా మంత్రి పొంగులేటి ముందే జీవన్ రెడ్డి ఆగ్రహం చూసిన కాంగ్రెస్ నేతలకు పార్టీలో ఏం జరుగుతుందో అర్థంకాని అయోమయం నెలకొంది. ఇక మీ రాజ్యం.. మీరే ఏలుకోండి.. అంటూ పొంగులేటి ముఖంమీదే అనేశారు జీవన్ రెడ్డి. రాకరాక కాంగ్రెస్ కు అధికారం చేతికొస్తే ,అదేపార్టీలో ఉన్న సీనియర్ నేత జీవన్ రెడ్డి అలా అనేశారేంటి, ఆయన అంతలా రగిలిపోవడం వెనుక ఏం జరుగుతోంది అనే ఆసక్తి తెలంగాణ రాజకీయాల హీటెక్కిస్తోంది.తెంగాణ కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి వీహెచ్ తరువాత అంతటి సీనియర్ నేత, ఆరు సార్లు ఎమ్మెల్యేగా , ఓసారి ఎమ్మెల్సీగా గెలుపొందిన జీవన్ రెడ్డిని తెలంగాణ - మిగతా3లో



## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?

- ప్రభుత్వాన్ని నిలదీసిన సుప్రీం
- ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది.

## గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో

# విధ్వంసం

- ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకెళ్తున్నాం.
- వైసీపీ చేసిన విధ్వంసానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్లు పడుతుంది
- ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు.
- ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తాం



**అంకుశం న్యూస్ ఢిల్లీ**

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందెన్నడూ లేని విధంగా విధ్వంసం జరిగిందని ఆంధ్రప్రదశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ చేసిన విధ్వంసానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్లు పడుతుందని తెలిపారు. ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్ర మంత్రులతో ఆయన వరుసగా భేటీలు అవుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రాష్ట్ర సమస్యలను ఆయన కేంద్ర మంత్రులకు వివరిస్తున్నారు. - మిగతా3లో




## రెండు రాష్ట్రాల రైతులకు మేలు చేయాలనేదే మా ఉద్దేశం

- వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేదే తమ ఉద్దేశం
- ఏపీలో జూన్ 12 నుంచి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యం
- "ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలి
- ఆస్తులు బదిలీ కావాల్సి ఉంది

## అటెన్షన్‌లో కేంద్రమంత్రులు



## ముంబైలో కేసుల

# పెరుగుదల

- అదే బాటలో తమిళనాడు, గుజరాత్
- దేశంలోని పలు రాష్ట్రాల్లోనూ కరోనా కేసులు నమోదు
- వేగంగా కొన్ని దేశాలలో కోవిడ్-19 కేసులు

## ఈ వ్యవహారాన్ని విడిచిపెట్టం

- హరికృష్ణకు పోలీసుల వేధింపులపై వైఎస్ జగన్ ఫైర్
- ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారిపై హింసకు పాల్పడడం ఎంతవరకు సమంజసం?
- చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారాన్ని వీరికి ఎవరు ఇచ్చారు?'
- థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? దాన్ని సమర్థించుకునేందుకు ఒక కట్టుకథ అల్లుతారా?.



## భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం

- భారత సైన్యాన్ని మెచ్చుకున్న అమిత్ షా..
- ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయి
- గతంలో పాకిస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైంది

# గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విధ్వంసం

-మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే శుక్రవారం రాత్రి ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.

**గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ**

ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన మాట్లాడుతూ.. ' పోలవరంపై సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు చేస్తున్నాం. డయాఫ్రమ్ వాల్‌ను వైసీపీ ప్రభుత్వం నీళ్లలో కలిపేసింది. నాణ్యతలో రాజీపడకుండా పోలవరం నిర్మిస్తాం. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ అభ్యంతరం ఉండదు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు అవుతుంది. బనకచర్ల ప్రాజెక్ట్ ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది. సముద్రంలోకి వెళ్లే నీళ్లనే బనకచర్లకు మళ్లిస్తాం' అని అన్నారు.

**విభజన చట్టంలో అమరావతి**

అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 గురించి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఏపీలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరామన్నారు. సంపద సృష్టించాలంటే కొత్త విధానాలు తీసుకురావాలన్నారు. ఆర్థిక సాయం మాత్రమే కాదు.. అనుకూలమైన ప్రతిపాదనలు కూడా కావాలని అడిగినట్లు తెలిపారు.

**కేంద్రం అనుమతివ్వగానే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు పనులు**

రాష్ట్ర విభజన జరిగి 10ఏళ్లు పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో భేటీ అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. "2019-24 మధ్య ఏపీలో భారీగా విధ్వంసం జరిగింది. వైకాపా చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే పదేళు పడుతుంది. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా. సూర్యఘర్ కింద 35లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 10వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం. సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి. రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు.



**గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ..**

ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన రాజ్‌నాథ్‌సింగ్‌కు అభినందనలు తెలిపాను. జగ్గయ్యపేట-డోలకొండ క్లస్టర్‌లో 6వేల ఎకరాలు అందుబాటులో ఉంది. ఈ క్లస్టర్‌లో మిసైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాం. లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరాం. విశాఖ- అనకాపల్లి క్లస్టర్‌లో నేవల్ ఎక్స్‌పర్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరాం. కర్నూలు- ఓర్వకల్లు క్లస్టర్‌లో మిలిటరీ డ్రోన్లు, రోబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెట్స్ తయారీ చేయాలని కోరాం. తిరుపతి ఐఐటీలో డీఆర్‌డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలని కోరాం. మా ప్రతిపాదనలకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరితే పరిశీలిస్తామని చెప్పారు. కుసుమ్ కింద 2వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతిచ్చింది. ఏపీ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతోంది. గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లు ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. సముద్రంలో కలిసే నీళ్లను పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలిస్తాం. కేంద్రం అనుమతి ఇవ్వగానే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. నిధులు ఇవ్వాలని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరాం" అని చంద్రబాబు తెలిపారు.

# అటెన్షన్‌లో కేంద్రమంత్రులు

**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీకి వస్తున్నారంటే కేంద్ర మంత్రుల్లో గుండె దడ మొదలవుతుంది. ఆయన ఫైళ్లు పట్టుకుని మరీ వచ్చి రాష్ట్రానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టుల కోసం వస్తారు. అందుకే చంద్రబాబు ఢిల్లీ టూర్ అంటే కేంద్ర మంత్రులు ఆయన ఏ ప్రతిపాదనలు తీసుకు వస్తారోనన్న ఉత్కంఠ వారిలో నెలకొంటుందట. ఏ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీకి ఇన్నిసార్లు వచ్చి తమ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల కోసం ప్రయత్నించడం లేదని, కానీ చంద్రబాబు మాత్రం నెలలో రెండు సార్లు ఢిల్లీకి వచ్చి తమను కలసి వినతులను సమర్పించి తమ పనులను సాధించుకు వెళుతున్నారని కేంద్ర మంత్రులే అనుకుం టున్నారట. చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలోనే చంద్రబాబు ఉండనున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళతారు. రేపు కేంద్ర మంత్రులను చంద్రబాబు కలవనున్నారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పాటు ఏడుగురు కేంద్ర మంత్రులతో శుక్రవారం భేటీ కానున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చించనున్నారు. దీంతో చంద్రబాబు వస్తున్నారని, అపాయింట్ మెంట్ కావాలని అడిగిన వెంటనే వారు పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు వివరాలను తెప్పించుకునే పనిలో ఉన్నారట.ముఖ్యంగా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ల మద్దతు పైనే ఆధారపడి ఉంది. వీరిద్దరూ మోదీ కంటే ముందు నుంచి రాజకీయాల్లో ఉన్నవారు. రాజకీయ




అనుభవం ఉన్న నేతలు మాత్రమే కాకుండా తమకు అవసరమైన వాటిని పట్టుబట్టి సాధించుకోవడంలో దిట్టలని పేరుపొందారు. ఇద్దరి నేతల అవసరాలు కూడా కేంద్రానికి ఉండటంతో అడిగిన వెంటనే అపాయింట్ మెంట్లు కూడా ఇచ్చేస్తున్నారు. అందులోనూ ఏపీ పరిస్థితి వేరు. అనేక హామీలు ఇచ్చి 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో రెండు పార్టీలు కలసి ఉన్నాయి..అయినా ప్రజా సమస్యల పరిష్కారం ఇలా చేయొచ్చుగా సామరస్యంగానే చెప్పి... ఈ నేపథ్యంలో చంద్రబాబు తీసుకు వచ్చే ప్రతిపాదనలతో పాటు నిధుల విషయంలో కూడా చూసీచూడనట్లు వ్యవహరించాల్సి ఉంటుంది. చంద్రబాబు కూడా ఒక పట్టాన వదిలి పెట్టే రకం కాదు. ఆయన గత పర్యటనలో తనకు ఇచ్చిన హామీలను ఇంకా పెండింగ్ లో ఉండటాన్ని కూడా ప్రస్తావించి కేంద్ర మంత్రులను ఇరకాటంలో పడేస్తారు. అంతే కాదు సామరస్యంగా, సానుకూలంగా మాట్లాడుతూనే రాష్ట్ర ప్రయోజనాలకు అవసరమైన ప్రాజెక్టులను, నిధులను తీసుకెళ్లడంలో చంద్రబాబు నేర్పరి అని హస్తినలో టాక్. అందుకే చంద్రబాబు హస్తిన ప్రయాణం అంటే టీడీపీ పార్లమెంటు సభ్యుల హడావిడి అటుంచితే.. కేంద్ర మంత్రులు మాత్రం హై అటెన్షన్ లో ఉండాల్సిందేనట.

# భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశాం

**ఢిల్లీ:** దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి హాజరైన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు అమిత్ షా.

**ఉరీ, సర్జికల్ స్ట్రైక్**

2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ స్ట్రైక్ ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది.



**పుల్వామా ఎయిర్ స్ట్రైక్**

ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రైక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది.

**పహల్గామ్ దాడికి, ఆపరేషన్ సిందూర్**

ఇటీవల పహల్గామ్‌లో పాకిస్థాన్ ఉగ్రవాదులు అమాయక పర్యాటకులను వారి మతం ఆధారంగా గుర్తించి హతమార్చారు. ఈ దారుణ ఘటనకు సమాధానంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, ప్రధానమంత్రి మోదీ రాజకీయ దృఢత్వం కలిసి పనిచేశాయి. చివరకు ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తైంది. ఈ సందర్భంగా ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత సైన్యాన్ని ప్రశంసిస్తున్నాయని షా వెల్లడించారు.

**బీఎస్ఎఫ్ పాత్ర**

ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్ షా మెచ్చుకున్నారు. భారతదేశానికి అత్యంత సవాలుతో కూడిన సరిహద్దులైన బంగ్లాదేశ్, పాకిస్థాన్ రక్షణ బాధ్యతను బీఎస్ఎఫ్‌కు అప్పగించినట్లు ప్రస్తావించారు. ఈ క్రమంలో బీఎస్ఎఫ్ ఆ బాధ్యతను అద్భుతంగా నిర్వర్తిస్తోందని అమిత్ షా అన్నారు. మీ సామర్థ్యంతో ఈ సరిహద్దులను గొప్పగా కాపాడారని షా కొనియాడారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం మరోసారి తన శక్తిని నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, ప్రధానమంత్రి మోదీ తగిన సమాధానం ఇస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఆ వాగ్దానాన్ని నెరవేర్చినట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందన్నారు కేంద్రమంత్రి అమిత్ షా.

## ఈ వ్యవహారాన్ని విడిచిపెట్టం'

**తాడేపల్లి :** హరికృష్ణకు పోలీసుల వేధింపులపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫైరయ్యారు. చంద్రబాబు సర్కారును ఎక్స్ వేదికగా ఎండగట్టారు. 'పల్నాడు జిల్లా, దాచేపల్లి మండలం, తంగెడ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎల్లయ్య కుమారుడు హరికృష్ణపై దాచేపల్లి పోలీసులు చేసిన దుర్మార్గం రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీని సూచిస్తోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే వారిపై హింసకు పాల్పడడం ఎంతవరకు సమంజసం? చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారాన్ని వీరికి ఎవరు ఇచ్చారు?' అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా? దాన్ని సమర్థించుకునేందుకు ఒక కట్టుకథ అల్లుతారా?.స్వయంగా టీడీపీ నేత కారులో హరికృష్ణను తరలించి, స్టేషన్‌లో తీవ్రంగా కొట్టి, సీఐ క్వార్టర్స్‌లో దాచిపెడతారా? హరికృష్ణ తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆందోళన చేయకపోతే అతన్ని ఏం చేసేవారు?. ఎవరి ఆదేశాలతో,ఎవరి అండతో ఈ దుర్మార్గాలన్నీ చేస్తున్నారు?. ఇది రాజ్య హింస కాదా?. ఇక పౌరులకు రక్షణ ఏముంటుంది?. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాదంటారా?. చట్టాన్ని, న్యాయాన్ని బేఖాతరు చేయడం కాదా?. ల చంద్రబాబు.. రెడ్‌బుక్ రాజ్యాంగంలో మీరు శిశుపాలుడి మాదిరి పాపాలు చేస్తున్నారు. ఇక ప్రజలు ఎంతమాత్రం సహించరు. ఈ అంశాన్ని అన్ని వ్యవస్థల దృష్టికీ తీసుకెళ్తాం. హరికృష్ణకు న్యాయం జరిగేంతవరకూ ఈ వ్యవహారాన్ని విడిచిపెట్టం' అని వైఎస్ జగన్ చంద్రబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కోటాలోనే విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారు?



ఇంటర్నెట్ డెస్క్: రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. కోటాలోనే ఇవి ఎందుకు చోటుచేసుకుం టున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ ఖరగ్‌పుర్‌లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పుపట్టింది. ఐఐటీ ఖరగ్‌పుర్‌కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధించిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గదిలో ఉరివేసుకొని మరణించగా.. పోలీసులు మాత్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిందని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్‌పుర్ తరఫు న్యాయవాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది.

**పోక్సో చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తికి ఏ శిక్షా వేయని సుప్రీంకోర్టు!**

కోటాలో నీట్‌కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. "రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదు? అని రాజస్థాన్ ప్రభుత్వం తరఫు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## పాక్ ఆర్థిక వ్యవస్థపై దెబ్బకొట్టేందుకు భారత్ ప్రయత్నాలు

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆవేదనతో రగిలిపోయిన భారత్.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసింది. ఉగ్ర నాగులకు ఆశ్రయం కల్పిస్తున్న పాక్ పైనా చర్యలకు ఉపక్రమించింది. సింధు నది జలాల ఒప్పందం అమలును తాత్కాలికంగా నిలిపివేసింది. అఖిలపక్ష సభ్యులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దాయాది చర్యలను తూర్పారబడుతూ.. దౌత్య మార్గాల్లోనూ ఒత్తిడి తీసుకొస్తోంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే ఎలాంటి చర్యలకైనా వెనకాడబోమని పాకిస్థాన్‌కు పరోక్షంగా హెచ్చరికలు పంపుతోంది. ఈ క్రమంలోనే పాక్ ఆర్థిక మార్గాలను మూసివేసి, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా దెబ్బ కొట్టేందుకు భారత్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే దాయాదికి ఆర్థిక సాయం అందించే ప్రపంచ బ్యాంక్, ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్)లను కలవాలని భారత్ యోచిస్తోంది. ప్రపంచ బ్యాంక్ 2 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేస్తుందని పాక్ ఎన్నో ఆశలు పెట్టుకుంది. జూన్ నెలలో వరల్డ్ బ్యాంక్ దీనిపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పహల్గాం దాడిని ఉటంకిస్తూ.. ప్యాకేజీపై పునరాలోచించాలని ప్రపంచ బ్యాంక్‌కు విజ్ఞప్తి చేసేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందన్న కారణంతో 2018 జూన్‌లో పాకిస్థాన్‌ను 'గ్రే జాబితా'లో చేర్చారు. దీంతో ప్రపంచ ఆర్థికసంస్థల నుంచి నిధులు మంజూరయ్యేవి కాదు. అయితే, ఉగ్రవాదం అణచివేతకు కృషి చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న కొందరిని జైళ్లలో పెట్టడంతో.. 2022 అక్టోబర్‌లో పాక్‌ను ఆ జాబితా నుంచి తొలగించారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో పాక్‌ను మళ్లీ గ్రే జాబితాలో చేర్చాలని ఎఫ్ఏటీఎఫ్‌పై భారత్ తీవ్రంగా ఒత్తిడి తీసుకొస్తోంది. ఒకవేళ పాక్‌ను మళ్లీ ఆ జాబితాలో చేరిస్తే.. ప్రపంచ బ్యాంకు నుంచి రావాల్సిన 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీ ఆగిపోయే అవకాశం ఉంది. మరోవైపు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎమ్ఎఫ్) సంస్థ పాకిస్థాన్‌కు మే 9న 1 బిలియన్ డాలర్లు (సుమారు రూ.8,500 కోట్లు) ఆర్థికసాయం మంజూరు చేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది.

## మహిళల హక్కుల్లో ప్రసూతి సెలవులు కీలకమైనవి..!

**ఇంటర్నెట్‌డెస్క్:** మహిళలకు ప్రసూతి సెలవులను దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి సమర్థించింది. వారు మాతృత్వపు లబ్ధి, సంతానం పొందే హక్కుల్లో ఇవి అత్యంత కీలకమైనవని అభివర్ణించింది. ఏ సంస్థ స్త్రీలకు ఉన్న ప్రసూతి సెలవు హక్కును హరించలేదని న్యాయస్థానం వెల్లడించింది. తమిళనాడుకు చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయినికి రెండో వివాహం అనంతరం బిడ్డకు జన్మనిచ్చేందుకు ప్రసూతి సెలవులను నిరాకరించారు. దీంతో ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తన మొదటి వివాహం నుంచి ఇద్దరు బిడ్డలకు జన్మనివ్వడంతో.. తాజాగా మరోసారి ప్రసూతి సెలవులకు నిరాకరించినట్లు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్ర నిబంధనల ప్రకారం తొలి ఇద్దరు పిల్లలకు మహిళలు ప్రసూతి లబ్ధిని పొందే అవకాశం ఉంది. తాను రెండో వివాహం చేసుకొన్న అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరినట్లు ఆ ఉపాధ్యాయిని న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాదు.. తన రెండు కాన్పులకు ఎటువంటి ప్రసూతి సెలవులు వాడుకోలేదన్నారు. ఈ సందర్భంగా ఆమె తరఫున వాదిస్తున్న

# అనంత కార్పొరేషన్ అవినీతిని బయట పెడతా...





**– కడప మేయర్ పరిస్థితే అనంత మేయర్ కు తప్పదు**

**అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు**

**డమ్మీ మేయర్, మాజీ ఎమ్మెల్యేలు 9కోట్ల అవినీతి బయటకొస్తుంది**

**2.05కోట్ల విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 23 :** అనంతపురం జిల్లా అనంతపురం కార్పొరేషన్ లో గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని త్వరలోనే అందరి జాతకాలు బయటపెడతానని మాజీ శాసనసభ్యుడుమేయర్ అవినీతిని ఆధారాలతో సహా నిరూపిస్తానని అనంతపురం శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ అన్నారు కడప మేయర్ తరహాలో అనంతపురం మేయర్ అవినీతి కూడా త్వరలో బయటపడుతుందని ఆయనపై కూడా చర్యలు తప్పవని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. నగరపాలక సంస్థలో స్వచ్ఛ వాహనాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెండు కోట్ల 5 లక్షల రూపాయలు విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామి తో పాటు కలసి ఆయన ప్రారంభించారు. ఎన్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీకింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత ఐదేళ్లలో నగరపాలక సంస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని కేవలం 11 నెలల్లోనే దీనిని గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. డంపింగ్ యార్డ్ లో మేయర్ వసీంతో పాటు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 22 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఇందులో 9కోట్ల రూపాయల వరకు నిరూపితమైందని.. త్వరలోనే రిపోర్టు రానుందన్నారు. కడప మేయర్ చేసిన 36లక్షల అవినీతికే పదవి కోల్పోయారన్నారు. ఇక్కడ డమ్మీ మేయర్ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిపై కూడా చర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. చిన్న రైడ్ కూడా నిర్వహించకపోవడం వలన అడిగే వారు లేకుండా పోయారన్నారు. అందుకే ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు పిపిపి మోడల్ లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**– టి.ఎస్. చేతన్**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి, మే 23 :** శ్రీ సత్య సాయి జిల్లా లోనిపుట్టపర్తి ప్రధాన కేంద్రంలోని ఏపీఎస్ఆర్టీసీ కేంద్రాన్ని శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత బస్టాండ్ ప్రాంతంలోని పరిసరాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించి ప్లాట్ ఫా%శీ%ల నిర్వహణ,విద్యుత్ సరఫరా, బస్సు సర్వీసులపై ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన ద్వారా అడిగి తెలుసుకున్నారు. అలాగే బస్టాండ్ మరుగుదొడ్ల స్థితిగతులు పరిశుభ్రత, బస్టాండ్ కాంప్లెక్స్ లలో హెూటల్స్, సమాచార కేంద్రం రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా సేవల నిర్వహణ పనితీరు చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రయాణికులకు అందిస్తున్న సేవలు గురించి ప్రయాణికులతో కాసేపు ముచ్చటించి సదుపాయాల కల్పనపై అడిగి తెలుసుకున్నారు. హిందూపురం కు చెందిన శ్రీధర్ అనే ప్రయాణికుడు స్పందించిన తీరుపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా మెరుగైన పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అలాగే భద్రత విషయాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ సముదాయంలో ఉన్న హెూటల్స్ ల వద్ద చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బస్సులు బస్టాండ్ నుండి బయలుదేరు సర్వీసు వేళలు వివరాలు వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా సేవల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆర్ఎం ఆర్టీసీని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్టిసి ఆర్ ఎం మధుసూదన, డి.ఎం. ఇనాయతుల్లా,ఏ. వో.ఉషారాణి, అసిస్టెంట్ మేనేజర్ హరిత ఆర్టీసీ ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి లో 24న సత్యసాయి జిల్లా మహానాడు

**జిల్లా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 23:** సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప పుట్టపర్తి మండలం మామల కుంట క్రాస్ వద్ద ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఇతర టీడీపీ నాయకులు శుక్రవారం మహానాడు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా మహానాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు , మహానాడుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి భోజన సదుపాయంలో ఎలాంటి లోటుపాటలు రాకుండా చూడాలని మాజీ మంత్రి పల్లె సూచించారు,జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, పుట్టపర్తి మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ , సుబ్రి స్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, రామారావు, లక్ష్మీపతి , గాయత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, జిల్లా టిడిపి నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాకు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి మే 23 అంకుశం న్యూస్:** శ్రీ కాకు సత్యనారాయణ శ్రీమతి బాల వెంగమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి హరికృష్ణ, కనపర్తి కొండలరావు శ్రీమతి రమాదేవి దంపతుల ఏకైక కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి సుదర్శిని ల వివాహ వేడుకలు విజయవాడలోని సాయి జ్యూయల్ నందు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో మానం మల్లికార్జున రావు దంపతులు, మానం కిరణ్ దంపతులు, మానం రాజకుమార్ దంపతులు, నూతలపాటి వెంకటేశ్వర్లు దంపతులు, రాములు దంపతులు, లక్ష్మణ దంపతులు, మద్రి నారాయణ దంపతులు, మానం వారి కుటుంబ సభ్యులు, నూతల పాటి వారి కుటుంబ సభ్యులు, మద్రి వారి కుటుంబ సభ్యులు, కాకు వారి కుటుంబ సభ్యులు, కనపర్తి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## పోలూరి వారి ఇంట పెళ్లి సందడి



**అంకుశం న్యూస్ గుంటూరు మే 23:** ఎల్ ఐ సి డీ ఓ (రిటైర్డ్), సీనియర్ జర్నలిస్ట్ శ్రీ గోపాలుని మధుసూదనరావు (మధు) శ్రీమతి సూర్యకుమారి దంపతుల మేనల్లుడు ....సీనియర్ జర్నలిస్ట్ లేటు శ్రీ పోలూరి సత్యనారాయణ (వార్త, భూమి సత్యం) శ్రీమతి జయలక్ష్మి దంపతుల ఏకైక పుత్రుడు చి. సాయి పరమహంస .....ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ గ్రామ వాస్తవ్యులు తంత్రవాహి వెంకట రవి వరప్రసాదరావు – శ్రీమతి వెంకట సునీలమ్మ దంపతుల ఏకైక పుత్రిక చి.ల. సౌ. కృష్ణ ప్రియ ల వివాహం శుక్రవారం వినుకొండ ఐరిష్ గ్రాండ్ రెసిడెన్సీ లో వైభవోపేతంగా జరిగింది.జర్నలిస్ట్ సోదరులు, వివిధ రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## డా. అరిగెల గణేష్ నూతన గృహప్రవేశం!



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 23:** ధర్మవరం అరిగెల పోతన్న హాస్పిటల్ అధినేత డా. అరిగెల గణేష్ శుక్రవారం ధర్మవరం టౌన్ లో నూతన గృహ ప్రవేశం సందర్భంగా పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు విచ్చేసి డా. గణేష్ కు అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో 15 వార్డు టీడీపీ చేనేత నాయకులు పల్లెం కృష్ణ,మాజీ టీడీపీ ఎమ్ పి. పి. ఎమ్. వేణుగోపాల్ రెడ్డి చిగిచెర్ల ఓబిరెడ్డి, జనసేన నాయకులు అరిగెల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.17 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల మే 23:** హైదరాబాద్ కు చెందిన పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఎండీసత్య రోహిత్ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ విరాళాన్ని భక్తులకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో ఒక పూట మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు ఉపయోగించాలని దాత కోరారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వివిధ యాక్టివిటీలను చేపట్టాలి

**– : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



**అంకుశం న్యూస్అనంతపురం, మే 23 :** – ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ యాక్టివిటీలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2025పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2025 యొక్క థీమ్ “ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం” అని, ఇందుకు సంబంధించి మే 22వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు ప్రతిరోజు వివిధ కార్యాచరణను చేపట్టాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని అమలు చేయాలని, కార్యాచరణకు సంబంధించిన క్యాలెండర్ ను తయారు చేయాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మండల, గ్రామస్థాయిలో మానవహారాలు, ర్యాలీలు నిర్వహించాలని, 24వతేదీన గ్రామ పంచాయతీ స్థాయిలో అవగాహన సమావేశం, ర్యాలీలు ఏర్పాటు చేయాలని, 25వ తేదీన వ్యర్థాల విభజన, ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయాలు మొదలైన వాటిపై మైక్ ల ద్వారా, సోషల్ మీడియా మొదలైన వాటి ద్వారా ప్రచారం, 26న ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంపై క్రియేటివ్ వీడియోల విజయ కథనాల ప్రదర్శన, 27న ఇంటింటికి అవగాహన, 28న పార్క్/ఆరాధన స్థలం/రైల్వే ట్రాక్/బస్టాండ్/మార్కెట్/ వాటర్ బాడీలు మొదలైన కనీసం ఒక గుర్తించబడిన ప్రదేశంలో డ్రైవ్‌ను క్లీన్ అప్ చేయడం చేయాలని, 29న ప్లాస్టిక్ వ్యర్థాలను సేల్, 30న పబ్లిక్ ప్లేస్‌లో ప్రత్యామ్నాయాల ప్రదర్శన, 31న పోటీలను నిర్వహించడం చేయాలన్నారు. అలాగే జూన్ 1వ తేదీన ఇంటింటికి అవగాహన, 2న వ్యర్థాల నుండి కళాత్మక ఉత్పత్తుల తయారీ, 3వ తేదీన అధికారులు, యువకులు, పిల్లలు, ఎస్హెచ్జిలు, గ్రామస్థులు మొదలైన వారితో కూడిన ర్యాలీ/మారథాన్/సైక్లోథాన్ నిర్వహణ, 4వ తేదీన స్ట్రీట్ ప్లేస్/డిస్ప్లే సక్సెస్ స్టోరీస్/రీల్స్/యూత్ ద్వారా షార్ట్ ఫిల్మ్‌ల సంప్రదింపులు, 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు, ప్రశంసలు %ు% బహుమతి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

– ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, రేంజ్ అటవీ అధికారి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డిఎల్పిఓ విజయ్ కుమార్, డిపిఆర్సి రిసోర్స్ పర్సన్ మాధవి, కోఆర్డినేటర్ అనంత, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## రెండొవ రోజు నల్లమిల్లి మూలారెడ్డి నాటక పరిషత్ ఆధ్వర్యంలో అలరించిన జాతీయ స్థాయి సాంఘిక నాటికల పోటీలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 23:** అనపర్తి మండలం రామవరంలో రెండొవ రోజు శ్రీ నల్లమిల్లి సుబ్బిరెడ్డి కళామందిరంలో నల్లమిల్లి మూలారెడ్డి నాటక పరిషత్ ఆధ్వర్యంలో నల్లమిల్లి మూలారెడ్డి నాటక పరిషత్ అధ్యక్షులు,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న 36వ జాతీయ స్థాయి సాంఘిక నాటికల పోటీలను వీక్షిస్తున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ,అనపర్తి మండల, రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమలు

# ఏర్పాటు చేసేలా కృషి చేయాలి

- ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





**అంకుశం న్యూస్ అనంతపురం, మే 23 :** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అధికారులు ప్రోత్సహించాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.
- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చూడాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 21 యూనిట్లకుగాను 62 లక్షల 86 వేల 041 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలన్నారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు.. జిల్లాలో రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, హరిట్ అమృత్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.
- ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డివిస్డిఓ ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీకెవి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య, అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

# ధర్మవరం నాకు చాలా ఓపిక నేర్పించింది..






- కానీ నాలో ఒరిజనల్ అలానే ఉంది
- కార్యకర్తల సంక్షేమంలో రాజీలేదు
- ధర్మవరం మినీ మహానాడులో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- మహానాడు సందర్భంగా పసుపు మయంగా మారిన ధర్మవరం
- గజమాలతో పరిటాల శ్రీరామ్ కు ఘన సత్కారం

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 23 :** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటామని ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని న్యాయం చేస్తామని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు యుద్ధం తప్పదన్నప్పుడు అర చేయి కూడా ఆయుధంగా మారుతుందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మవరంలో నియోజకవర్గ మినీ మహానాడు అట్టహాసంగా సాగింది. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ నగర్ లోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అభిమానులు పరిటాల శ్రీరామ్ కి గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎన్టీఆర్, పరిటాల రవి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఇటీవల ఉగ్రవాదుల దాడిలో మరణించిన పెహల్గామ్ మృతులకు, యుద్ధంలో అమరులైన సైనికులకు కూడా నివాళులర్పించారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ పచ్చ కండువా అంటే వ్యసనం అని.. దానిని ఒక్కసారి పట్టుకుంటే వదలలేని విధంగా బంధం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రం గురించి చెప్పాలంటే 1983కు ముందు తర్వాత అని చెప్పాలన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తర్వాతనే దేశంలో తెలుగోడి సత్తా తెలిసిందని.. చరిత్రలో మన పార్టీకి ఒక పేజీ వచ్చిందన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో మెట్లు ఎక్కించారన్నారు. ప్రస్తుతం నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలంగా మారిందన్నారు. ఐదేళ్ల పాటు వైసీపీ రాక్షస పాలనలో పార్టీ నాయకులు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజల పక్షాన పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. మనం ధర్మవరం ఎమ్మెల్యే అవ్వాలని పోరాడలేదని.. వైసీపీ నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే పని చేశామన్నారు. అయితే గత 11నెలలుగా జరుగుతున్న సంఘటనలను చూసి ఎవరు మైండ్ డైవర్ట్ చేసుకోవద్దని.. మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చూసిన వాటికంటే ఇవి గొప్పవి, పెద్దవి కాదన్నారు. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని.. అందరికీ మంచి జరిగే రోజు వస్తుందన్నారు. అయితే కొందరు అడుగులకు మడుగులు ఒత్తుతూ.. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ ఎవరు చూడలేదు అన్నట్టు వ్యవహరిస్తుంటారని.. అలాంటి వారిని మర్చిపోమన్నారు. ప్రతి ఒక్కరూ ఓపిగ్గా ఉండాలన్నారు. ధర్మవరం నాకు ఎంతో ఓపిక నిచ్చిందని.. కానీ నాలో ఉన్న ఒరిజనల్ మాత్రం అలానే ఉందన్నారు. అవసరమైతే అరచేయి కూడా ఆయుధంలా ఉంది.. యుద్ధం తప్పదన్నప్పుడు ఆ ఆయుధం కూడా వాడాల్సి ఉంటుందన్నారు. అప్పుడు డబుల్ గేమ్ ఆడేవాళ్ల దగ్గరి నుంచే మొదలు పెడతానన్నారు. గ్రామాల్లో నాయకుడు మాట చెల్లుబాటు కాలేదంటే అది మరణంతో సమానమని.. మీరు గ్రామాల్లో స్వేచ్ఛగా కార్యాలయాలకు వెళ్లి ప్రజల కోసం పని చేయించుకోవాలన్నారు. పరిటాల రవి స్ఫూర్తిగా మనం ముందుకు వెళ్దామన్నారు.పార్లమెంట్ అధ్యక్షుడు అంజినప్ప మాట్లాడుతూ ధర్మవరంలో కూటమి గెలుపు కోసం టీడీపీ కార్యకర్తలు చేసిన కష్టాన్ని ఎవరూ మరువలేరన్నారు. వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, పరిటాల శ్రీరామ్ అండగా ఉంటారన్నారు. ఆరోజు పరిటాల శ్రీరామ్ వైసీపీని ధైర్యంగా ఎదుర్కొని కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించారన్నారు. శ్రీరామ్ ఆధ్వర్యంలో ఇక్కడ పార్టీ మరింత బలంగా మారుతుందన్నారు....

## పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు,

# అనంతపురం రూరల్ ప్రాంతాలకు త్రాగునీరు

- పనులు వేగంగా జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే పరిటాల సునీత
- అటవీ ప్రాంతంలో తాగునీటి పైప్ లైన్ పనులను పరిశీలించిన సునీత
- ఉన్నత స్థాయిలో చర్చించి ఫారెస్ట్ క్లియరెన్స్ చేయించిన ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం మే 23:** రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు పీఏబిఆర్ నుంచి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. శుక్రవారం ఆమె వద్దుపల్లి సమీపంలోని అటవీప్రాంతంలో జరుగుచున్న పైప్ లైన్ పనులను ఆమె పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి 97 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. పీఏబిఆర్ నుంచి తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ లో భాగంగా ఆత్మకూరు మండలంలో 17పంచాయతీలలోని 25 గ్రామాలకు, అనంతపురము రూరల్ మండలంలో 16 పంచాయతీలలోని 23 గ్రామాలకు త్రాగునీరు అందనుంది. అయితే పైప్ లైన్ నిర్మాణానికి అటవీ ప్రాంతంలో అడ్డంకులు ఏర్పడ్డాయి. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్లు క్లియరెన్స్, వేపచెర్ల - గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందని ఉన్నతస్థాయిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి మాట్లాడారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు వరకు పైపులైన్ దాదాపు పూర్తైంది. ఆత్మకూరు నుంచి అనంతపురం వరకు 6.0 కిలోమీటర్లకు పైపులు టాటా కంపెనీ ఖరగ్ పూర్ నుంచి తీసుకొచ్చి పనులు చేస్తున్నారు. ఈ పని పూర్తి అయిన వెంటనే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీటి సరఫరా అయ్యే అవకాశం ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలంలో చిన్నంపల్లి, సజ్జలకాలువ, సిండికేట్ నగర్, అక్కంపల్లి, సోమలదొడ్డి, నరసనాయునికుంట, ఎం.బి.పల్లి, ఆకుతోటపల్లి కక్కలపల్లి, ఎస్.కె.యూనివర్సిటీ లలో ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంక్ ల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ రెండు మండలాల పరిధిలో ఇక తాగునీటి సమస్య ఉండదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

## తిరుమలలో టీటీడీ ఈఓ శ్యామల రావు ఆకస్మిక తనిఖీలు





**అంకుశం న్యూస్ తిరుమల 23 మే :** టిటిడి ఈఓ జె. శ్యామలారావు తిరుమలలోని సహజ శిలా తోరణం మరియు చక్ర తీర్థాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తన తనిఖీలో భాగంగా ఈ ప్రాంతాలలో పార్కింగ్, శుభ్రత, మొదలైన అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన చక్ర తీర్థం రాతి కొండలో చెక్కి ఉన్న శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్, నరసింహ స్వామి, ఆంజనేయ స్వామి ప్రతిమలను మరియు అక్కడే ఉన్న శ్రీ శివుని సాన్నిధ్యాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్బంగా ఆ ప్రాంగణంలో పరిశుభ్రత మెరుగుపరచాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆరోగ్య శాఖ డిప్యూటీ ఈఓ సోమన్ నారాయణ, ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూధన్, టిటిడి అటవీ శాఖ సిబ్బంది మరియు ఇతరులు కూడా హాజరయ్యారు.

## టీటీడీకి విరాళంగా మరో కియోస్క్ యంత్రం



**అంకుశం న్యూస్ తిరుపతి మే 23:** తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి శుక్రవారం ఉదయం కియోస్క్ యంత్రాన్ని సౌత్ ఇండియన్ బ్యాంక్ విరాళంగా అందించింది. క్యూ ఆర్ కోడ్ యంత్రంతో యూపిఐ మోడ్ లో రూ. లక్ష వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చు. ఇప్పటికే సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఒక కియోస్క్ మిషన్ అందించగా తిరుమల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదాలు భవనంలో అందుబాటులో ఉండగా, ఈరోజు ఇచ్చిన మిషన్ ను తిరుపతి శ్రీ కోదండరామస్వామి ఆలయం లో ఉపయోగంలోకి రానుంది. కియోస్క్ మిషన్ లను తిరుమల అన్నదానం, పద్మావతీ గెస్ట్ హౌస్, సీఆర్వో ఆఫీస్ , దేవుని కడప, తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, అమరావతి, ఒంటిమిట్ట, శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం, వకుళామాత ఆలయం, కపిలతీర్థం ఆలయం, హైదరాబాద్, చెన్నై , బెంగళూరు, విజయవాడ లలో టిటిడి వినియోగిస్తోంది. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధులు ఏ.వి.నిరంజన్, ఆర్.వెంకటరావు,డి.అశోక్ వర్ధన్, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి బి. నాగరత్న, ఐటీ డిజీఎం బి.వేంకటేశ్వర్లు, ఏఈవో బి. రవి, సూపరింటెండెంట్ డి. ముని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆరోగ్యానికి కష్టం వస్తే. .ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారు

- ఆరోగ్య శ్రీ వర్తించకపోయినా.. ఆర్థికంగా ఆదుకుంటున్నారు
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్
- 16మందికి రూ.14.58లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 23:** పేదవాడి ఆరోగ్యానికి కష్టం వస్తే..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేనున్నానంటూ ఆదుకుంటున్నారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 16మందికి 14లక్షల 58వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎవరికైనా పెద్ద జబ్బులు వస్తే ఆరోగ్యశ్రీ వర్తించక ఆర్థికంగా చాలా ఖర్చులు పెట్టుకుంటున్నారన్నారు. ఇలాంటి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి.. ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ కింద ఆదుకుంటున్నారన్నారు. ఇప్పటికే వైద్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక మార్పులు తీసుకొస్తున్నారని.. పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా కూడా నేనున్నానంటూ సాయం అందిస్తున్నారన్నారు. ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటికే చాలా మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారని.. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీరామ్ ధన్యవాదాలు చెప్పారు....